# సూర్య

18వ వసంతంలోకి

## అన్నమయ్య

బుధవారం 19 మార్చి 2025 : పేజీలు 8


## రైళ్లను ఆపాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఎంపీ.మిథున్ రెడ్డి వినతి



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** డిల్లీ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను మంగళవారం రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే సమస్యలను త్వరతిగతిన పరిష్కారించాలని వినతిపత్రం సమర్పించారు. రాజంపేటలో చెన్నై సూపర్ ఫాస్ట్, సంపత్ క్రాంతి, హరిప్రియ రైల్వేకోడూరులో హరిప్రియ, చెన్నై సూపర్ ఫాస్ట్, చెన్నై ఎగ్మూర్, రెడ్డిపల్లిలో ఇంటర్ సిటీ అరకోణం, ఓబుళవారిపల్లిలో రాయలసీమ,తిరుమల నందలూరులో వెంకటాద్రి, రాయలసీమ రైళ్లను స్టాపింగ్ కల్పించాలని కోరారు.

### వాల్మీకిపురం బూడిదవీడు గ్రామంలో

## కలెక్టర్ పర్యటన

**- రీసర్వే ప్రక్రియను పరిశీలించిన శ్రీధర్ చామకూరి**

**- రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచన**

**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :**మదనపల్లి డివిజన్,పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం బూడిదవీడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రీసర్వే ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని సర్వే నంబర్ 535/2లో మహిళ రైతు అలివేలమ్మకు చెందిన 4ఎకరాల 77 సెంట్లలో జరుగుతున్న రిసర్వేను కలెక్టర్ పరిశీలించారు.గ్రామంలో ఎన్ని వేల ఎకరాలు ఉన్నాయి,అందులో డ్రైలాండ్,వెట్ ల్యాండ్ విస్తీర్ణం ఎంత,రీసర్వే ఎప్పుడు మొదలుపెట్టారు,ఎన్ని టీములు సర్వే చేస్తున్నాయి,ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలలో రీసర్వే చేశారు,ఇంకెంత చేయాలి అన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



సదరు గ్రామంలో రీసర్వే చేయాల్సిన భూములు మొత్తంగా 2028 ఎకరాలు ఉన్నాయని, గ్రామంలో ఎన్ని 3 టీములు ద్వారా జనవరి 20న సర్వే ప్రక్రియ ప్రారంభించామని, ఇప్పటివరకు వేయి ఎకరాలకుపైగా రీసర్వే పూర్తయినట్లు తహసిల్దార్ ఎన్.పాములేటి కలెక్టరుకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామం మిగతా 2లో

## ఫెవికాల్ వీరులకు స్థాన చలనమెప్పుడు?

**-కుర్చీలు అంటిపెట్టుకునేందుకు పైరవీలు?**

**-అన్ని శాఖల్లోనూ అదే తీరు?**

**-అనుకూల పరిసరాల్లోనే ఉండేందుకు అష్ట కష్టాలు**

**-ఫెవికాల్ వీరులతో సామాన్యులకు అవస్థలు,,,,**

**-ఉద్యోగాల పేరుతో రాజకీయాల నడుపుతున్న వైనం**

**-ప్రభుత్వం ఇప్పటికైనా స్థానచలనం కలిగించినా?**

**ఉద్యోగులు ఉద్యోగం చేసుకోవాలి, నాయకులు రాజకీయం చేసుకోవాలి. అలాగే ఎవరి వృత్తిలో వారు కొనసాగితే ఎవరికి ఏ ఇబ్బంది ఉండదు. మరి పని చేసే నియోజక వర్గంలో కొందరు అధికారులు అనేక సంవత్సరాలుగా వారి శాఖల్లో పని చేస్తూ ఇక్కడే ఫెవికాల్ వేసుకుని కుర్చీలకు అతుక్కుపోవడంతో నాయకులకు, సదరు ఫెవికాల్ అధికారులకు ఏర్పడిన అవినాభావ సంబంధం తో వివిధ పనుల కోసం ఆ అధికారుల దగ్గరికి వచ్చే సామాన్యులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అనేక నియోజకవర్గలలో అనేక శాఖల అధికారులు ఫెవికాల్ వీరుల్లా మారిపోయి, ప్రభుత్వం ఏది వచ్చినా పైరవీలతో ఇక్కడే తిష్ట వేసుకొని వేధించుకు తింటున్నారని ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు.**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

సార్ ఈ పని త్వరగా చేయండి, చాలా రోజుల నుండి తిరుగుతున్నాం, ఇబ్బందిగా ఉంది పట్టించుకోండి అని సామాన్యులు రాజంపేటలో ఉన్న కొందరు అధికారులను వేడుకుంటున్న ఇక్కడ ఎన్నో సంవత్సరాల నుండి పాతుకుపోయి, ఆర్థిక, అంగ, రాజకీయ బలాన్ని మెండుగా సంపాదించుకున్న కొందరు అధికారులు దిక్కున్న చోట చెప్పుకో, ఏ నాయకుడికైనా చెప్పుకో, ఏమైనా చేసుకో నాకు నచ్చినప్పుడు పని చేస్తాం, నాకు నచ్చిన వాళ్లకు పని చేస్తామంటూ మిగతా 2లో

## అధికార పార్టీ కార్యాలయాలు ఎక్కడ?

**-మండలాల్లో కనిపించని పార్టీ కార్యాలయాలు!**

**-అధికారం వచ్చినా కార్యకర్తలకు అడ్డా లేదా!**

**-నిర్లక్ష్యమా లేక అలసత్వమా?**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** అధికారం వచ్చింది. అయినా కార్యకర్తలు కూర్చోవడానికి కానీ, సమావేశం అవడానికి గాని కార్యాలయాలు లేవు. అన్నమయ్య జిల్లాలో చాలా మండల కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు లేక కార్యకర్తలు, నాయకులు ఏవైనా కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే బడో, గూడో, బస్టాండు దిక్కుతుంది. సంస్థ గతంగా ఎంతో పటిష్టంగా ఉన్న తెలుగుదేశం పార్టీలో నాయకులకు కార్యకర్తలకు లోటు లేదు. ప్రతి మండలానికి ఒక అధ్యక్షుడు ఉన్నాడు. అయితే పెత్తనం చేసేందుకు అధ్యక్షులు ఉన్న కనీసం మండల కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు కూడా నడపలేని పరిస్థితుల్లో వారు ఉన్నారంటే పెత్తనం కావాలి కానీ కార్యకర్తలకు అడ్డా అవసరం లేదేమో అని అనిపిస్తుంది. నాయకుల పుట్టినరోజులను బహిరంగ ప్రదేశాల్లో జరపడం, ఏమైనా సమావేశాలు జరగాలంటే పాఠశాలల్లో ఆశ్రయించడం, లేదంటే నియోజకవర్గ వ్యాప్తంగా అందరూ కలిసి నియోజవర్గ కేంద్రంలో కార్యక్రమాలు నిర్వహిస్తుండడం చూస్తుంటే టిడిపి నియోజవర్గ నాయకులు మండలాలలో ఎటువంటి భవిష్యత్ కార్యక్రమాలు స్పష్టంగా అర్థమవుతుంది. ప్రతి మండల కేంద్రంలో మండల టిడిపి కార్యాలయం ఉంటే నాయకులకి గాని, కార్యకర్తలకు గానీ ఒక కార్యాలయం ఉందని, ఏదైనా మండల స్థాయి పార్టీలో సమస్య ఉంటే అక్కడికి వచ్చి పరిష్కరించుకోవచ్చు. కానీ కార్యాలయమే లేక టీ అంగళ్ళనే ముందుకు వెళ్తున్నారంటే మరి ఇది నాయకుల అలసత్వమో లేక మనకెందుకు ఈ ఖర్చు అని ఆలోచిస్తున్నారు అర్థం కాదు పరిస్థితి. మొత్తానికి అధికారం ఉన్న మండల కేంద్రాలలో కార్యాలయాలు లేని 40 ఇయర్స్ రాజకీయ పార్టీ టిడిపి అని పలువురి ఎద్దేవా చేస్తున్నారు.

**ఇంచార్జ్ లారా నియోజకవర్గ కేంద్రాల్లో కార్యాలయాలు ఉంటే సరిపోతుందా?**

నియోజకవర్గ ఇన్చార్జిల్లారా నియోజకవర్గ కేంద్రాలలో కార్యాలయాల ఏర్పాటు చేసుకొని ఇన్చార్జిలు అక్కడ కూర్చుంటే మిగతా 2లో

### డంపింగ్ యార్డ్ వల్ల వచ్చేపొగతో

## రోగాల బాటపడ్డ ప్రజలు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** పొగను భరించలేక రోడ్డుపై బైఠాయించేందుకు సిద్ధమైన ప్రజలు ముందస్తుగా అర్జీలు సమర్పణ పరిశీలిస్తామన్న రెవిన్యూ మండల్ డెవలప్మెంట్‌శాఖ అధికారులు, దశాబ్దాల గడుస్తున్నా చర్యలు తీసుకొని పంచాయితీ అధికారులంటూ జోరుగా ప్రచారాలు. వివరాలను పరిశీలిస్తే అన్నమయ్యజిల్లా రైల్వేకోడూరు నియోజక వర్గం స్థానిక పట్టణ కేంద్రంలోని గుంజన నది ఒడ్డున, నది పరివాహక ప్రదేశంలో కోడూరు పట్టణంలో సేకరించిన మొత్తం చెత్తను పంచాయతీ అధికారులు అక్కడ డంప్ చేయడం చాలా దారుణమని, ఇరిగేషన్‌శాఖ దండుకునేదానికే పరిమితమైందని, స్వచ్ఛమైన నీరు ప్రవహించే ప్రదేశమంతా ప్లాస్టిక్ ఇంకా ఎన్నోరకాల వ్యర్థ పదార్థాలతో డంప్ చేస్తున్నా.. నది ఒడ్డంతా ఆక్రమించుకొని మిగతా 2లో



సూర్య

బుధవారం
19 మార్చి 2025

# రామకృష్ణ కుటుంబానికి అండగా నిలిచిన టిడిపి యువనేత

**- మృతుడి కుమారులకు రూ.లక్ష అందజేసిన ఆర్.వి.టి బాబు**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి సమీపంలోని,చంద్రమాకులపల్లి పంచాయతీ, కృష్ణాపురంకు చెందిన టిడిపి కార్యకర్త రామకృష్ణ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.ఇదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వెంకటరమణ చేతిలో అతి దారుణంగా హత్యకు కాబడిన రామకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నాయకులు బాసటగా నిలుస్తున్నారు.ఇందులో భాగంగా రామకృష్ణ కుమారులైన శివశంకర్,సురేష్ లకు దొమ్మలపాటి నగేష్ బాబు(ఆర్.వి.టి బాబు) చేయూతనిస్తూ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.మంగళవారం మధ్యాహ్నం కృష్ణాపురంలోని రామకృష్ణ కుటుంబ సభ్యులు,ఇతని కుమారులు శివశంకర్,సురేష్ లకు ఆర్వీటి బాబు అనుచరులు లక్ష రూపాయలు నగదును అందజేశారు.వీరి కుటుంబానికి ఎప్పుడైనా తాను అండగా ఉంటానని నగేష్ బాబు హామీ ఇచ్చారు.తాను రామకృష్ణ దశదిన కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు.వీరి కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు అమర్నాథ్,రత్న,హరి,రంగయ్య,రాజశేఖర్,నారాయణ స్వామి,సోమశేఖర్,మంజుల, వాసు, నారాయణస్వామి పలువురు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు నియోజకవర్గంలో చెలరేగిపోతున్న నకిలీ పురుగుల మందులు




**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలంలోని మామిడి రైతులు పంట దిగుబడి బాగా రావడం కోసమని పురుగుల మందులు మామిడి పంటలకు పిచికారి చేయగా పూత రాలిపోతుందని బాధతో మరల ఎరువుల అంగళ్ళని సందర్శించి అడగగా వారేమో 15 రోజులకు ఒకసారి పురుగుల మందులను పిచికారి చేయాలని అలా చేసినట్లయితే పంట దిగుబడి బాగా పెరుగుతుందని తెలియజేశారు.దాంతో రైతులందరూ కూడా కలిసి 15 రోజులకు ఒకసారి పురుగుల మందులను పిచికారి చేయగా అసలుకే మోసం జరిగింది అన్నట్లుగా పంట పూర్తిగా నశించి పోతుండడంతో రైతులందరూ బెంబేలెత్తుతున్నారు. దీనికంతా కారణం ఏవి అసలైన పురుగుల మందులు తెలుసుకోలేకపోవడం అని బాధపడుతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ అధికారులు ఎరువుల అంగళ్లను సందర్శించి తనిఖీ చేయక పోవడంతోనె ఇలా జరుగుతుందని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు కనికరించి రైల్వే కోడూరు నియోజకవర్గం లోని అన్ని ఎరువుల అంగళ్లపై తనిఖీ చేయవలసిందిగా మొరపెట్టుకుంటున్నారు. లేదంటే రైతులందరికీ ఆత్మహత్య శరణ్యం అవుతుందని తెలియజేశారు.



# దారి తప్పిన కృష్ణ జింక


**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలంలోని ఓబిలి (పంచాయతి) గ్రామంలో అకస్మాత్తుగా కృష్ణ జింక ప్రత్యక్షం అవడంతో గ్రామ ప్రజలు కొంతమంది కలిసి దానిని సంరక్షించి అటవీ శాఖ అధికారులకు తెలియజేసి అప్పజెప్పారు. ఈ లోపల కృష్ణ జింక విషయం పంచాయతీలోని గ్రామాలలో నివసిస్తున్న ప్రజలందరికీ తెలియడంతో జనమంతా కలిసి వచ్చి కృష్ణ జింకను వీక్షించి వెళ్లారు.

# వాల్మీకిపురం బూడిదవీడు గ్రామంలో కలెక్టర్ పర్యటన

**(మొదటి పేజీ తరువాయి)**యొక్క మ్యాపులు,రీ సర్వే చేయాల్సిన ఓఆర్ఐ మ్యాపులు కలెక్టర్ పరిశీలించారు.ఒక రోజులో ఎన్ని ఎకరాలు చేస్తున్నారు,రైతులకు నోటీసులు ఇచ్చారా,ఈరోజు ఎంత మంది రైతులకు ఇచ్చారు,ఎంతమంది రైతులు వచ్చారు,నేడు ఎన్ని ఎకరాలు సర్వే పూర్తి చేశారని కలెక్టర్ ప్రశ్నించగా,రోజుకు 50 నుండి 60 ఎకరాలు సర్వే చేస్తున్నామని,ఈరోజు 9 మంది రైతులకు నోటీసులు ఇవ్వగా ఎనిమిది మంది రైతులు హాజరైనట్లు మండల సర్వేయర్, విఆర్ఓ కలెక్టరుకు వివరించారు.రీ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని,ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు, పట్టా భూములు,తదితరాలను పక్కగా సర్వే చేయాలని చెప్పారు. ఏరోజుకారోజు వెక్టరైజేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా అక్కడి రైతులతో సర్వే ప్రక్రియపై ముఖాముఖి మాట్లాడారు.వారికున్న విస్తీర్ణం,సర్వే చేసిన కొలతలు సరిపోతున్నాయా అని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సరిపోతున్నట్లు రైతులు కలెక్టరుకు వివరించారు.అనంతరం సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు, మండల సర్వేయర్, వీఆర్వో, వీఆర్ఏలు, టిఆర్ఎస్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెవికాల్ వీరులకు స్థాన చలనమెప్పుడు?

**(మొదటి పేజీ తరువాయి)**బహిరంగంగానే చెబుతుండడంతో ప్రభుత్వ కార్యాలయాలకు పనుల మీద వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది. గత ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వంలో ఉన్న చాలామంది అధికారులు నేడు కూటమి ప్రభుత్వంలోనూ అలాగే కొనసాగుతుండడంతో అప్పుడు ఇబ్బందులు పడ్డ ప్రజలు ఇప్పుడైనా న్యాయం జరుగుతుందంటే ఆ పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా పై స్థాయి అధికారులు బదిలీ అవుతున్నా క్రింది స్థాయి అధికారులకు మాత్రం ఇంకా పని చేసే ప్రాంతాలలో పై మమకారం పోక ఇక్కడే ఉండేందుకు నానా పైరవీలు చేస్తున్నారని వినికిడి. అలా వివిధ శాఖల్లో పేరుకుపోయి నాటుకుపోయిన కొందరు చేతివాటం అధికారుల వలన కొత్తగా అధికారులు వచ్చిన వారి వద్దకు సామాన్యుల పనులు వెళ్లాలంటే అది అత్యాశ అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.




**కార్యకర్తల్లోనూ అసంతృప్తే**

అనేక నియోజకవర్గల వ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న అధికారులు వైసీపీ ప్రభుత్వంలో పనిచేసే సమయంలో టిడిపి కార్యకర్తలకు నాయకులకు చేయవలసిన పనులు కూడా చేయకపోవడం, అన్ని సక్రమంగా ఉన్న పక్కన పెట్టిన సందర్భాలు చాలా ఉన్నాయనీ, అయితే ప్రస్తుతం కూడా చాలాచోట్ల వారే కొనసాగుతుండడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని సమాచారం. ఎందుకంటే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో తమను ఇబ్బంది పెట్టిన అధికారులను మార్చి కొత్త అధికారులు వస్తే కనీసం తమ పనులైనా జరుగుతాయని ఆశపడుతున్న తెలుగు తమ్ముళ్లకు 9 నెలలైనా ఆ ముచ్చట తీరలేదు. ఒకవేళ ఉన్నతాధికారులు మారిన క్రింది స్థాయి అధికారులు మాత్రం అటు నుంచి ఇటు నుంచి అటు మారుతూ డిప్యూటేషన్ లో అయినా ఒకే ప్రాంతాన్ని పట్టుకొని వేలాడేందుకు పైరవీలు చేస్తుండడంతో అసలు ఈ ఫెవికాల్ వీరులకు ఒకే ప్రాంతంపై ఎందుకంత మక్కువో అర్థం కాని పరిస్థితి. మరి అనేక సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న వ్యక్తుల వలన సామాన్యులకు న్యాయం జరగకపోగా, స్థానిక నాయకుల నుండి, వ్యక్తుల నుండి మద్దతు లభించే అవకాశం ఉండడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ క్రింద నుంచి పై దాకా ఫెవికాల్ వీరులను సాగనంపితేనే ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు న్యాయం జరుగుతుందని పలువురు తెలియజేస్తున్నారు.

# అధికార పార్టీ కార్యాలయాలు ఎక్కడ?

**(మొదటి పేజీ తరువాయి)**మరి మండల కేంద్రంలో ఉన్న నాయకులకు కార్యకర్తలు ఎక్కడికి వెళ్లాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ నియోజకవర్గ ఇన్చార్జిలే మండలాలకు వస్తే మరి ఎక్కడ సమావేశం నిర్వహించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో నా లేక ప్రభుత్వ పాఠశాలల్లోనా లేక ప్రయాణికుల బస్టాప్ లోనా, లేక జాతీయ రహదారి పైనా, లేక టీ దుకాణాలలోనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరి అధికారంలో ఉన్నప్పుడే కార్యాలయాలు ప్రారంభించడానికి వెనకడగేస్తున్న నాయకులు మరి భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకువెళ్తారో చూడాలి. మరి నియోజకవర్గ ఇన్చార్జి లైన ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రతి మండల కేంద్రంలో తెలుగుదేశం కార్యాలయం ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటే ఆ మండలానికి సంబంధించి నాయకులు కార్యకర్తలు కనీసం పార్టీలో ఉన్న సమస్యలను చెప్పాలన్న, పార్టీపై అభిమానంతో ఏవైనా కార్యక్రమాలు చేయాలన్న ఒక అడ్డాగా ఉపయోగపడుతుందని పలువురు తెలియజేస్తున్నారు. మరి ఇన్చార్జిలకు నియోజకవర్గ కేంద్రాల్లో కార్యాలయం ఉంటే సరిపోతుందో లేక మండలాల్లో కూడా అవసరమో లేదో ఇప్పటికైనా తెలుసుకోవాలి,

# గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలి

**-ఎంపీడీవో ఫణి రాజకుమారి**

**సిద్ధవటం మేజర్ న్యూస్:** గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని, పొడి, చెత్త, ఎండు చెత్త వేరువేరుగా చేయాలని స్పెషల్ డ్రై ప్రోగ్రాం లో జంగాలపల్లి గ్రామంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలియజేశారు.మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ ప్రోగ్రాంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని ఆ ప్రాంతవాసులకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా పెట్టుకొని ప్రతిరోజు గ్రామంలో చెత్త సేకరణ సేకరించి హరిత రాయబారులకు పొడి చెత్త, ఎండు చెత్త వేరువేరుగా చేసి అందజేయాలని వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి సమస్య రాకుండా తగు ఏర్పాటు చేస్తున్నామని సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ గ్రామ సర్పంచ్ వెంకటమ్మ పంచాయతీ సెక్రెటరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# డంపింగ్ యార్డ్ వల్ల వచ్చేపోగతో రోగాల బాటపడ్డ ప్రజలు

**(మొదటి పేజీ తరువాయి)**కట్టడాలు కట్టుకుంటున్నా... నది పరివాహక ప్రదేశాన్ని కాపాడుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నానీ కోడూరు పట్టణమంతా దావణలా వ్యాపిస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ కు ఎవరో ఒకరు నిప్పు పెట్టడంతో వచ్చే పొగను పీల్చుకోలేక కోడూరులోని దాదాపు సగం జనాభా ఇబ్బంది పడుతున్నారు అంతేకాక చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు హాస్పటల్స్ చుట్టూ తిరగలేక సంబంధిత శాఖ అధికారులపై విరుచుకుపడుతున్నట్లు కూడా తెలుస్తోంది. దండుకునే దానిలో పంచాయతీ శాఖ మజాకా అన్నట్లుగా కోడూరు పట్టణంలో ప్లాస్టిక్ అమ్మకపు దారుల దగ్గర



వినియోగదారుల దగ్గర భారీ మొత్తంలో పుచ్చుకొని సేకరించిన మొత్తం వ్యర్థాలతో కూడిన ప్లాస్టిక్ చెత్తను నది పరివాహక ప్రదేశం అయిన వెంకయ్య స్వామి గుడి సమీపంలో పోయడం దానికి ఎవరో ఒకరు నిప్పు పెట్టడంతో వచ్చే పగను పీల్చుకోలేక చుట్టుపక్క ప్రజలు అల్లాడుతుంటే నదీ పరివాహక ప్రదేశాన్ని రక్షించవలసిన ఇరిగేషన్ శాఖ అధికారులు నిమ్మకు నీరుతినట్లు వారి కుర్చీలను వదలకుండా కూర్చున్నారని ఎద్దేవా చేస్తున్నారు స్థానిక ప్రజలు సైతం. డంపు యార్డులో నుంచి వచ్చే పొగ మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడినదే ఆ పగను పీల్చడం వల్ల చుట్టుపక్కల ప్రజలు అధిక శాతం మంది మరో 10 సంవత్సరాలకు క్యాన్సర్ ఆ బారిన పడే అవకాశాలు లేకపోలేదని మేధావులు సైతం హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా డంప్ యార్డ్ పై కదం తొక్కిన ప్రజలు తొందరలో రోడ్డుపై బైఠాయించడం, దీంతో అధికారుల యొక్క ఉద్యోగాలు ఊడటం ఖాయమని పలువురు మేధావులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో మన ముందు ఏం జరుగుతుందో వేచి చూద్దాం అంతవరకు సెలవు నమస్కారం

## భారత రాజ్యాంగమే ముద్దు...ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ వద్దేవద్దు

– మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మాలమహానాడు నిరసన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎస్సి ఏబిసిడి వర్గీకరణ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని మంగళవారం స్థానిక మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సబ్ కలెక్టరుకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రాయలసీమ మాలమహానాడు కార్యదర్శి యమల చంద్రయ్య మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులు కొందరు తమ రాజకీయ లబ్ధికోసం అన్నదమ్ములుగా ఉన్న మాల మాదిగలను ఏబిసిడిలుగా వేరు చేయడం చాలా శోచనీయమన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వున్న ఎస్సీ వర్గీకరణను రద్దు చేయడంతోపాటు క్రిమిలేయర్ ను రద్దు చేసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మాల మహానాడు అధికార ప్రతినిధి మల్లెల మోహన మాట్లాడుతూ ఏపిలో చంద్రబాబుకు మాలలపై కక్షవద్దని,ఇకనైనా ఏబిసిడి వర్గీకరణ నిలుపుదల చేయాలన్నారు. అలా చేయని పక్షంలో రాష్ట్రంలో మాలలంతా కూడగట్టు కుని అసెంబ్లీని ముట్ట డిస్తామని హెచ్చరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఉపాధ్యక్షుడు గుండా మనోహర్,అధికార ప్రతినిధి మల్లెల మోహన్,అన్నమయ్య జిల్లా జాయింట్ సెక్రెటరీ మాణిక్యం,మదనపల్లి డివిజన్ అధ్య క్షులు కందూరు లక్ష్మీపతి,మదనపల్లి మండల అధ్యక్షులు రామచంద్ర,మాల మహానాడు నాయకులు అప్పయ్య ,ప్రశాంత్, అమర, శేషాద్రి, చలపతి, సిటిఎం రమణ, గంగాధర్, గంగ రాజు,ఉమాపతి,గురుమూర్తి వేణుగోపాల్ పాల్గొన్నారు.

# దళితులపై దాడి బాధాకరం

– నిందితులను వెంటనే అరెస్టు చేయాలి – బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు యుగంధర్ డిమాండ్



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం వలసపల్లి గ్రామంలో బొగ్గిటి వారి పల్లెలో ప్రభుత్వ స్థలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుటకు బొగ్గిటి వారి పల్లె గ్రామస్తులైన ఎస్సీ మాల సామాజిక వర్గమైన టి నారాయణ, టి కృష్ణవేణి, టి రత్నమ్మ మిగతా గ్రామస్తులతో కలిసి చట్టబద్ధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుటకు పూనుకున్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన వాల్మీకి సామాజకవర్గం వ్యక్తులు అయినటువంటిఆదినారాయణ,వెంకటేశు,నరసింహులు, శ్రీనివా సులు, శ్రీరాములు, శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, చెల్లప్ప, శంకర, రవి,అంజమ్మ, నరసమ్మ, దేవమ్మ, శాంతమ్మ, రెడ్డమ్మ మిగతా అనుచరులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి కేటాయించిన స్థలంలో వాల్మీకి సామాజిక వర్గం వారు గుడి ఏర్పాటుకు భూమిని చదును చేసుకుంటుండగా మేము అక్కడికి వెళ్లి ఈ స్థలం మన శాసనసభ్యులు విగ్రహార్పాటుకు కేటాయించిన స్థలం మీరు ఎందుకు ఇక్కడ చదును చేస్తున్నారు అని అడుగగా. ఒక్కసారిగా పై వారందరూ దళితులపై కర్రలు, రాళ్లతో దాడి చేస్తూ ఎవరు రా ఇక్కడ విగ్రహము మిమ్మలను పెట్టమనింది మాల కొడుకులారా అని తిడుతూ తక్షణమే ఇక్కడి నుంచి ఖాళీ చేయకపోతే ఇక్కడనే మిమ్మల్ని చంపి పాతి పెడతామని కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రహితంగా వారిపై దాడి చేసి తలలకు శరీర భాగాలకు రక్త గాయాలు అయ్యే విధంగా చితక బాదారు. ఈ విషయమై బాధితులు మదనపల్లె పోలీస్ అధికారులను కలవగా అక్కడ ఎటువంటి న్యాయము జరగకపోగా బాధితులనే అవమానకరంగా మాట్లాడి బాధపెట్టినారు. ఈ విషయాన్ని బహుజన సమాజ్ పార్టీ తరపున ఖండిస్తూ బాధితులకు తక్షణం న్యాయం చేయాలని బాధితులను అవమానపరిచిన పోలీసు వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, నిందితులను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితులకు న్యాయం చేయవలసినదిగా ఎస్పీఈరోజుకలిసి,వినతిపత్రాన్నిఅందజేసి,డిమాండ్‌చేయడంజరి గింది. కార్యక్రమంలోజిల్లాసెక్రటరీ మహేష్ బాబు, మదనపల్లి నాయకులు ఎం ప్రశాంత్, బహుజన నాయకులు నరసింహులు పాల్గొన్నారు.

## ఇంటర్లో ఉత్తమ విద్యకు నిలయం గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాల



**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కెవిపల్లి మండలంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశం కొరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్ నందు 60 సీట్లు బైపిసి గ్రూపు నందు 40 సీట్లు ఎంఇ సి గ్రూప్ నందు 30 సీట్లుకలవు. ఈకళాశాలలోచేరుటకు 2024-25 విద్యా సంవత్సరంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, వైయస్సార్, నంద్యాల కర్నూలు జిల్లాలలో పదవ తరగతి పరీక్ష రాసి పాస్ అయిన బాలుర విద్యార్థులు మాత్రమే అర్హులు. ఈ కళాశాలలో ప్రతి విద్యార్థికి లెక్చరర్ ఒక లోకో పేరెంట్‌గా ఉండి అతని యొక్క చదువు మరియు ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తారు. ఇంటర్నల్ పరీక్షలలో సాధించిన ప్రతిభను పేరెంట్స్ కు తెలిచేస్తారు. విద్యార్థులందరికి ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఫిజికల్ డైరెక్టర్ గారి ఆధ్వర్యంలో ఫిజికల్ ఎక్సర్సైజులు చేయిస్తారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తరగతులు మరియు స్టడీ అవర్స్ లెక్చరర్స్ సమక్షంలో జరుగును. అడ్మిషన్ పొందిన వారందరికీ ఉచిత హాస్టల్ వసతి, భోజనంతోపాటు నాణ్యమైన విద్య అందిస్తారు. కేవలం విద్యనే కాకుండా మానసిక ఉల్లాసం కొరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు వివిధ క్రీడలు మరియు ధ్యానం నేర్పించబడును. ప్రతి సంవత్సరం రాయలసీమలో 100% ఫలితాలు సాధిస్తున్న కళాశాల గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఏ గ్రూపు చేరదలుచుకున్నారో అదే గ్రూపుకు దరఖాస్తు చేసి ఎంట్రన్స్ పరీక్ష రాయాలి. దరఖాస్తులు అన్నియు ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ లోపు ఏపీ ఆర్ ఎస్ ఏపీ సి ఎఫ్ ఎస్ డాట్ ఇన్ (aprs apcfss.in) వెబ్సైట్ నందు 300 రూపాయలు ఫీజు చెల్లించి ఆన్లైన్లోనే దరఖాస్తు చేసి దరఖాస్తును ప్రింట్ తీసి ఉంచుకోవాలి. ఏప్రిల్ 17వ తేదీ నుండి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చును. దరఖాస్తు చేసిన విద్యార్థులందరికీ ఏపీఆర్జేసీ ఎంట్రన్స్ పరీక్ష ఏప్రిల్ 25వ తేదీన మధ్యాహ్నం 2.30 నుంచి 5 వరకు అన్ని జిల్లా కేంద్రాలలోనిర్వహించబడును. అన్నమయ్య జిల్లాలో రాయచోటి పరీక్షా కేంద్రంగా కలదు. ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలు మే మొదటి వారంలోవిడుదలవుతాయి. కౌన్సిలింగ్ మే మూడవ వారంలో నిర్వహించబడును. కౌన్సిలింగ్లో సీటు పొందిన వారికి జూన్ ఒకటో తేదీ నుండి తరగతులు నిర్వహించబడునని అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం చెన్నకేశవులు ఒకప్రకటనలో కోరారు. ఈ ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అనేకమంది డాక్టర్లు, ఇంజనీర్లు, సిఏ ప్రొఫెషనల్స్‌గా మరియు గ్రూప్ వన్‌గ్రూప్‌టుసర్వీసులలోఉద్యోగంసాధించిరాష్ట్రంలోనివివిధ ప్రాంతాలలోసామాజికసేవలుఅందిస్తున్నందుకుకళాశాలఅధ్యాపకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంట్రన్స్ పరీక్ష దరఖాస్తు చేయుటలో సందేహాల నివృత్తికొరకు8712625076 నెంబరును ఫోన్లో సంప్రదించవచ్చును.

## సిసి రోడ్లు పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిపీలేరునియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు పట్టణంలోని ఒకటో నెంబర్ వార్డులో ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు, ప్రముఖ తెలుగుదేశం పార్టీ నేత కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి ఆద్వర్యంలో సిసి రోడ్లు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు మండలం తోపాటు నియోజకవర్గ స్థాయిలో ఆరు మండలలాల్లోసిసిరోడ్లు,త్రాగునీరు, పట్టణాల్లో కాలువలు, గ్రామీణ ప్రాంతాల్లో గోకులాలు, ఇంకుడు గుంతలు, వాటర్ షెడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూడుతూ ప్రజలకు అనుకూలంగా సేవలందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, హనీఫ్, షరీఫ్, తుపాకుల హరి, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## ఓమిని వాహనం బోల్తా ఇద్దరికి తీవ్ర గాయాలు



**గుర్రంకొండ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లి వద్ద మంగళవారం మధ్యాహ్నం ఓమిని బోల్తాపడి సంఘటన చోటు చేసుకుంది. రాయచోటి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలోపది మందికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని స్థానికుల సాయంతో 108 సిబ్బంది స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనాల్లో మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం. ఘటన స్థలానికి గుర్రంకొండ ఎస్సై మధుసూదన్ రాజు చేరుకొని వివరాలు సేకరించారు.

## రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం ఆటో డ్రైవర్లకు ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన కార్పెంటర్స్ అసోసియేషన్

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు రంజాన్ పండుగ సందర్భంగా పీలేరుకుచెందినకార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు ఉమ్మడిచిత్తూరుజిల్లాబిస్మిల్లాఆటో యూనియన్ అధ్యక్షులు బోదేషావలి తరపున ఆటో డ్రైవర్ల అందరికీ ఇఫ్తార్ విందుకు ఆహ్వానం పలికారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఆటో డ్రైవర్ సోదరులందరూ ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందుకు హాజరుకావాలని కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు ఆనందాచారి, అంబికాచారి, ఇబ్రహీం తదితరులు ఆహ్వానించారు. ఆటోడ్రైవర్స్అండ్‌కార్మికులందరూ సాయంత్రం6గంటలకుచిత్తూరురోడ్డు మార్గంలోని మూన్ లైట్ డాబా ఎదురుగా కార్పెంటర్స్ వర్క్ షాప్ దగ్గర చేరుకోవాలని వారన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
19 మార్చి 2025

# భరతమాత ముద్దుబిడ్డలం – మత సామరస్యం మన బాధ్యత

– విద్వేషపు విషబీజాలు నాటేవారి పట్ల అప్రమత్తంగా ఉందాం – టిడిపి మైనార్టీ మహిళా నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం విలేకరులతో మాట్లాడుతూ భారతదేశం ఒక విశిష్టమైన దేశంఇక్కడవివిధమతాలుసంస్కృతులు భాషలు ఆచారాలు కలగలసి జీవిస్తున్నాయి. హిందువులు ముస్లింలు సిక్కులు క్రైస్తవులు బౌద్ధులు జైనులు పార్సీలు... ఇలా ఎన్నో మతాలప్రజలుతరతరాలుగాసోదరభావంతో జీవిస్తున్నారు. ఇది మన దేశానికి గర్వకారణం అని మన సంస్కృతికి ప్రతీక అని అన్నారు.కానీ ఈ మధ్యకాలంలో కొన్ని దుష్ట శక్తులు మన మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నాయి. మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను విభజించాలని ప్రయత్నిస్తున్నాయి. వారి కుట్రలు మన ఐక్యతను దెబ్బతీసి దేశాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నాయి. ఈ విషయాన్ని మనం గమనించాలి. హిందూ ముస్లిం సిక్కు క్రైస్తవులు మనమందరం ఒకే తల్లి బిడ్డలం అని ఆ తల్లి పేరే భారతమాత అని మనమందరం ఆమె ఒడిలో పెరిగిన బిడ్డలం. మన మధ్య భేదాలు ఉండవచ్చు కానీ మనమందరం భారతీయులమనే భావనతో కలిసిమెలిసి జీవించాలి. మన పూర్వీకులు మనకు నేర్పిన శాంతి సహనం సామరస్యం అనే విలువలను కాపాడుకోవాలి. కొందరు స్వార్థపరులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారు. వారు అసత్య ప్రచారాలు చేస్తూ పుకార్లు వ్యాప్తి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి మాటలను నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని గుర్తించి, పోలీసులకు తెలియజేయాలి. మనమందరం కలిసిమెలిసి జీవించడం ద్వారానే మన దేశం అభివృద్ధి చెందుతుంది. మత సామరస్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా పుకార్లు వ్యాప్తి చేసినా వాటిని నమ్మకుండా పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలి. శాంతిభద్రతలను కాపాడడంలో మనమందరం సహకరించాలి. విద్వేషపు ప్రచారాలకు దూరంగా ఉండాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య వార్తలను, రెచ్చగొట్టే సందేశాలను నమ్మకూడదు. వాటిని ఇతరులకు పంపకుండా ఉండాలి. సామరస్య సమావేశాలు నిర్వహించాలి. వివిధ మతాల పెద్దలు నాయకులు యువకులు కలిసి సమావేశాలు నిర్వహించి సామరస్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలి. విద్యార్థులకు అవగాహన కల్పించాలి: పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మత సామరస్యం గురించి అవగాహన కల్పించాలి. వివిధ మతాల గురించి, వాటి ఆచారాల గురించి తెలుసుకునేలా ప్రోత్సహించాలి. విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. శాంతిభద్రతలనుకాపాడేందుకు అన్ని చర్యలు చేపట్టాలి.మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. మనమందరంకలిసికట్టుగాఉంటేనేమనదేశం బలంగా ఉంటుంది. విచ్ఛిన్నకర శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మత సామరస్యాన్ని కాపాడుకుందాం. భారతమాత ముద్దు బిడ్డలుగా మనమందరం సోదరభావంతో జీవిద్దాం.

## ఆర్టిపిపి పరిశ్రమను సందర్శించిన విశ్వం మెకానికల్ విద్యార్థులు




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమ అనుభవాన్ని పెంపొందించుకునే లక్ష్యంతో మంగళవారం రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శన చేయించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి విధానం,థర్మల్ ఇంజినీరింగ్ ప్రక్రియలు,ఆధునిక యంత్రాంగం,భద్రతా ప్రమాణాలు తదితర ముఖ్యమైన అంశాలను నేర్చుకునే అవకాశం పొందారని మెకానికల్ హెచ్‌ఓడి డాక్టర్ కె.సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు.విద్యార్థులకు థర్మల్ పవర్ ప్లాంట్ ముఖ్య ఇంజనీర్ గంగాధర్ స్వయంగా మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులను ప్లాంట్ వివిధ విభాగాలకు తీసుకెళ్లి విద్యుత్ ఉత్పత్తి విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించారు.ప్లాంటులో ఉన్న బాయిలర్లు, స్టీమ్ టర్బైన్,జనరేటర్లు,కూలింగ్ టవర్లు,కాలుష్య నియంత్రణ వ్యవస్థలు తదితర అంశాలను వివరంగా తెలియజేశారు.విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి,పంపిణీ విధానాలపై ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు.ఈ పరిశ్రమా సందర్శన ద్వారా విద్యార్థులకు ఉత్పత్తి శక్తి విధానాలపై ప్రాక్టికల్ అవగాహన ఏర్పడిందని,తరగతుల్లో నేర్చు కున్న సిద్ధాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు వీలుగా, విద్యార్థులు పరిశ్రమ నిపుణులతో చర్చించి విలువైన జ్ఞానాన్ని పొందా రని, ముఖ్యంగా, ఇంధన ఆధారంగా వేడిచేసిన నీటిని స్టీంగా మార్పిడి చేసే విధానం,ఉత్పన్నమైన స్టీమ్ ద్వారా పవర్ జనరేషన్ విధానం, విద్యుత్ ఉత్పత్తిలో వాడే తరం విధానాలు ఉష్ణోగ్రత నియంత్రణకు ఉపయోగించే ప్రక్రియలు,పర్యావరణ పరిరక్షణలో థర్మల్ ప్లాంట్ అనుసరించే విధానాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ సందేహాలను గంగాధరతో చర్చించి,పరిశ్రమలో వాడే ఆధునిక ఇంజినీరింగ్ పద్ధతులు,భద్రతా ప్రమాణాలు,విద్యుత్ ఉత్పత్తిలో ఉపయోగించే మెటీరియల్స్ గురించి సమగ్ర అవగాహన పొందారని ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఎస్.అనిల్ కుమార్ మరియు కె.హరిత తెలిపారు.ఈ పరిశ్రమ సందర్శన విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులకు,ముఖ్య ఇంజనీర్ గంగాధర్,విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## దేశభక్తికి,సేవా భావానికి ప్రతీక స్కౌట్స్

– ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ ఏర్పాటు చేయాలి

– జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నిరకాల ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అన్నారు. మదనపల్లి పట్టణం జిఆర్టి హైస్కూల్ నందు మంగళవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ లీడర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను మార్చి 31వ తేదీ లోపల ఆన్లైన్ పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు.పాఠశాలల్లో నిర్వహించ వలసిన స్కౌట్ కార్యకలాపాల గురించి వారికి అవగాహన కలిగించారు.విద్యార్థులలో దేశభక్తి, క్రమ శిక్షణ,సేవాభావం,నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ దోహదపడుతుందన్నారు.ఈ మధ్యనే రోడ్డు ప్రమాదంలో మరణించిన స్కౌట్ మాస్టర్ వెంకటరమణ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్,అసిస్టెంట్ సెక్రటరీభాస్కర్‌రెడ్డి,ఏఎస్ఓసిలక్ష్మీకర్, అడ్వాన్స్‌స్కౌట్‌మాస్టర్స్ మహమ్మద్ ఖాన్, రవీంద్రారెడ్డి,స్కౌట్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సభ్యులులక్ష్మిరెడ్డి,స్కౌట్‌మాస్టర్స్,గైడ్ కెప్టన్స్, కబ్ మాస్టర్స్,ఫ్లాక్ లీడర్స్ పాల్గొన్నారు.

# రామకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం నాయకుల బాసట

– ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో రూ.50 వేలు ఆర్థికసాయం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గం,చంద్రమాకులపల్లి పంచాయతీ,కృష్ణాపురానికి చెందిన టిడిపి కార్యకర్త రామకృష్ణ వైసిపి కార్యకర్త అయిన వెంకటరమణ చేతిలో దారుణ హత్యకు గురయ్యారు.ఈ ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఈ నేపథ్యంలో రామకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా నిలిచారు. హత్యకు గురైన రామకృష్ణ కుమారుడు సురేష్ ని మంగళవారం మదనపల్లి పట్టణం,నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయానికి పిలిపించి టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఇందులో ఆర్.జె. వెంకటేష్ రూ.10 వేలు,పి.సతీష్ కుమార్ రూ.10 వేలు, చంద్రారెడ్డి రూ.5 వేలు,రమేష్ రూ.5 వేలు,మరికొంత మంది రూ.20 వేలు మొత్తం రూ.50 వేలు పోగు చేసి అందించారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ టిడిపి సానుభూతిపరుడైన రామకృష్ణను వైసిపి నాయకుడు పట్టపగలే కొడవలితో హత్య చేయడం పాశవిక చర్య అన్నారు.టిడిపికి కోటిమంది కార్యకర్తలు ఉన్నారని,ఎవరికైనా ఇలాంటి ఆపద వచ్చినప్పుడు ఆదుకోవడానికి టిడిపి నాయకులు ముందుంటార న్నారు.ఇక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రోద్బలంతోనే పుంగనూరు నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇటువంటి దురాగతాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇక వైసిపి నాయకులు ఈ హత్యకు,పెద్దిరెడ్డి కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని,ఇది వ్యక్తిగత కక్షలతో జరిగిందేనని చెప్పడం సిగ్గుచేటన్నారు. హంతకుడు వెంకటరమణ స్వయంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డితో దిగిన ఫోటోలు ఉండే విషయం మీకు తెలియదా అని విమర్శించారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని, ఇవి ప్రతీకార దాడులకు దారి తీస్తే పరిస్థితులు వేరుగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.ఇప్పటికైనా ఇలాంటి హత్య రాజకీయా లకుస్వస్తి పలికిప్రశాంతమైనవాతావరణానికి సహకరించాలని ఆయన హితవు పలికారు.ఈ హత్య వెనుక ఉన్న ఎవరని వదిలిపెట్టబోమని,చివరికి సీఐ,ఎస్.ఐలని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఇక రామకృష్ణకుటుం బాన్ని ఆదుకోవడానికి ముందుకు వస్తున్న టిడిపి శ్రేణులను ఆయన అభినందించారు.అదేవిధంగాఆకుటుంబానికిఆర్థిక సాయంచేయాలనుకునేవారురామకృష్ణకుమారులైన కె.సురేష్ 7013742236,కె.శివ శంకర్ 8074956203 అనే నెంబర్లకు ఫోన్ పే,గూగూల్ పే ద్వారా సాయం చేయాలనికోరారు.కార్యక్రమంలోరాటకొండమధుబాబు, వెంకటరమణ,పెరవలిమధు,నరసింహారెడ్డి,గం డికోట గణేష బాబు,రాజన్న,చెంగారెడ్డి,యల్లారెడ్డి,రమణ పాల్గొన్నారు.

# నేతన్నలకు ఉచిత విద్యుత్ హామీని నెరవేర్చిన కూటమి సర్కార్

- టిడిపి నాయకులు నాగూర్ వలి హర్షం







**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని,మంత్రి మండలి సమావేశంలో చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు అందిస్తామని తీర్మానించడం శుభపరిణామమని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం సందర్భంగా చేనేత కార్మికులు అధికంగా ఉండే మదనపల్లి, మంగళగిరి ధర్మవరం ప్రాంతాల్లో చేనేతల సమావేశాలను ఏర్పాటు చేసి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారన్నారు. అదేవిధంగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేనేత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.మంత్రి నారా లోకేష్ తన మాటలలో ఒక హామీ నెరవేర్చితే ఏదో నా బాధ్యత తీరిపోయినట్టు కాదు..భారం దించుకున్నట్టు కాదు..లక్షలాది బతుకులకు అది వెలుగు దారి కావాలనే నా ఆశయం నెరవేరుతుందనే ఆనందం ఇది.చేనేత మగ్గం ఉన్న కార్మికులకు 200 యూనిట్లు,పవర్ లూమ్ ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే ప్రతిపాదనకు సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన మంత్రిమండలి ఆమోదముద్ర వేయడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. అధికారం లోకి వచ్చిన 9 నెలలలోగానే నేను ఇచ్చిన మాటను మంత్రిమండలి కార్యరూపంలో పెట్టడం మా ఎన్డీఏ ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమన్నారు.2019 ఎన్నికలకు కొద్దిరోజుల ముందే మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోయాను. అయినా నియోజకవర్గాన్ని వీడిపోలేదు.ఆ రోజు నుంచి నియోజకవర్గంలో ప్రజల్లో ఒకడిగా మారాను.మంగళగిరిలో చేనేత కళాకారుల కుటుంబాలు చాలా ఎక్కువ.వారి ఇళ్లకు,పని ప్రదేశాలకు వెళ్లేటప్పుడు అందమైన వస్త్రాలను నేసే వారి జీవితాలలో కష్టాలను చూశాను.యువగళం పాదయాత్రలో ధర్మవరం,వెంకటగిరి,మదనపల్లె చేనేతల సమస్యలు విన్నాను.రాష్ట్రవ్యాప్తంగా చేనేతలందరూ పడుతున్న ఇబ్బందులు కళ్లారా చూశాక చేనేతలకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చాను.మాట నిలబెట్టుకునిచేనేతలకు చేదోడుగా నిలిచాం.నేను ఎక్కడికి వెళ్లినా,ఏ అతిథిని కలిసినా మంగళగిరి చేనేత కళాకారులు నేసిన శాలువాతోనే సత్కరిస్తాను.చేనేత వస్త్రాలకు విస్తృత మార్కెటింగ్ కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు.ఐటీ,మానవవనరుల శాఖ మంత్రిగా నారా లోకేష్ సమర్థవంతంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.

# 29న న్యాయవాదుల సంఘం ఎన్నికలు

ఎన్నికల అధికారిగా రాజ్ కుమార్ రాజు నియామకం

**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్:** 2025 ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఈనెల 29 న రాయచోటి బార్ అసోసియేషన్ సాధారణ ఎన్నికలు జరిగేటట్లుగా రాయచోటి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి రెడ్డయ్య ప్రకటించారు. ఎన్నికలు నిర్వహించడానికి సీనియర్ న్యాయవాది అయిన రాజకుమార్ రాజు ను అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఇలియాస్ భాషను ఎగ్జిక్యూటివ్ కమిటీ నియమించినట్లు వారు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు న్యాయవాదులు నామినేషన్లు వేయడానికి ఈనెల 20, 21,22 మూడు రోజులు ఉంటుందని తర్వాత 24న నామినేషన్ల పరిశీలన 25న నామినేషన్ ఉపచామరించుకోవడానికి సమయం ఉంటుందని 29న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ఓటు హక్కు ఉన్న న్యాయవాదులందరూ ఓటింగ్ లో పాల్గొనవచ్చని, అదే రోజు ఐదు గంటలకు కౌంటింగ్ మొదలుపెట్టి ఎన్నికల ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఎన్నికల అధికారి రాజకుమార్ రాజు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు.

# వి.ఎస్.ఎన్ సిద్దార్థ్ పాఠశాలలో బాలు వికాస్‌కు ఘన సన్మానం



**పీలేరు మేజర్‌న్యూస్ :** జొన్నగడ్డల బాలు వికాస్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (సి.జి.ఎల్-2024) పరీక్షలో అఖిల భారత స్థాయిలో మెరిసి, జనరల్ కేటగిరీలో సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌లో జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా, బాలు వికాస్ 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసించిన పీలేరు వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాలలో ఘన సన్మానం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి హాజరై, బాలు వికాస్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు."వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాల, విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల విద్యనే కాకుండా, ప్రతిభను వెలికితీసే ప్రత్యేకమైన శిక్షణ అందిస్తోంది. బాలు వికాస్ సాధించిన విజయంలో, అతని పట్టుదల, ఉపాధ్యాయుల బోధన, తల్లిదండ్రుల మార్గదర్శకత్వం ముఖ్య పాత్ర వహించాయి" అని ఆయన అన్నారు.ఇలాంటి విద్యార్థుల విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని, పాఠశాలలో ప్రత్యేక కార్యాక్రమాలు నిర్వహించి, వారి విజయం వెనుక ఉన్న సూత్రాలను తెలియజేయాలని సూచించారు.వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి మాట్లాడుతూ, "వి.ఎస్.ఎన్ పాఠశాలలో చదివిన విద్యార్థులు వేలాదిమంది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగులుగా ఉన్నారు. మా పూర్వ విద్యార్థి బాలు వికాస్ అఖిల భారత స్థాయిలో సాధించిన ఈ విజయంతో మా పాఠశాల స్థాయి మరింత పెరిగిందని అన్నారు. అతను మా ప్రియ శిష్యుడు. అతనిలో చిన్నప్పటినుంచే క్రమశిక్షణ, పట్టుదల కనిపించాయి" అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, యుగంధర్ నాయుడు మాట్లాడుతూ, "తన కఠోర కృషితో చిన్న వయస్సులోనే ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణం. చనిపోయిన తని తండ్రి ఆత్మ ఎక్కడున్నా సంతోషిస్తుందని, తన తల్లి అన్నపూర్ణను సంరక్షించే బాధ్యత బాలు వికాస్ పైన ఉంది" అని అన్నారు. సన్మాన గ్రహీత బాలు వికాస్ మాట్లాడుతూ"నేను వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాలలో పొందిన విద్యా పాఠాలు, నాలోని ప్రతిభను వెలికి తీయటంలో కీలకపాత్ర పోషించాయి. నా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నా కుటుంబం అందించిన మద్దతు లేకుంటే ఈ విజయాన్ని సాధించి ఉండే వాడిని కాదు "అని అన్నారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి మరియు వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి చేతుల మీదుగా బాలు వికాస్‌కు శాలువా కప్పి, పూలహారం వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగు భాషా సంఘం అధ్యక్షులు,ప్రముఖ కవి, బాలు వికాస్ మేనమామ జలకనూరి మురళీధర్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# నేడు మండిపల్లి బ్రదర్స్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జన్మదిన సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం నాడు మండిపల్లి నాగిరెడ్డి మెమోరీయల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొనాలని లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ తెలిపారు. అనంతరం జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్‌తోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండల నాయకులు మండిపల్లి అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్ జెకె రెడ్డి, డీలర్ అన్వర్, రవిశంకర్, ఆర్కే హేమంత్, సయ్యద్ మక్బుద్,ముక్తార్‌అహ్మద్,భాస్కర్ రెడ్డి,శంకర్, మల్లి, వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ జాతీయ ఐపీ యాత్ర కార్యక్రమ స్టాల్స్ ఏర్పాటుకు ఆహ్వానం

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మదనపల్లెఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మేధో సంపత్తి (ఐపీ) ఆవిష్కరణ భవిష్యత్తును ఎలా రూపొందిస్తుందో అన్వేషించడానికి అంకితమైన రెండు రోజుల వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కళాశాలలోని మేధో సంపత్తి ఫెసిలి టేషన్ సెంటర్(ఐ.పీ.ఎఫ్.సీ)వారుఈ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ అన్నారు.ఈ నెల 21 మరియు 22 తేదీలలో కళాశాల ప్రాంగణంలో ఈ వర్క్షాప్ జరుగుతుందని ఆయనన్నారు.ఈ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలను ప్రో త్సహించడం, సృజనాత్మక రచనలను రక్షిం చడం సూక్ష్మ, చిన్న ,మధ్య తరహా పరిశ్ర మలు (ఎంఎస్ ఎంఈ), స్టార్టప్‌లు, పరిశో ధకులు పరిశ్రమ నిపుణులను శక్తివంతం చేయడంలక్ష్యంగా నిర్వహి స్తునట్లు,ఈ వర్క్‌షాప్ భౌగోళిక సూచికలు, ట్రేడ్ మార్క్‌లు, కాపీరైట్‌లు పేటెంట్‌లతో సహా మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) యొక్క కీలకమైన అంశాలను ఇందులో నిపుణులు వివరిస్తారని ఆయన అన్నారు.నూతన ఆవిష్కర ణలు ప్రదర్శన కొరకై రెండు రోజుల పాటు స్టాల్స్ ను ఉచితముగాఅందజేస్తున్నట్లు, స్టార్టప్ రంగం లో ఉన్న నూతన ఆవిష్కరణ లను ప్రదర్శిం చవచ్చని ఆయన అన్నారు.స్టాల్ప్ కొరకై 8712655134, 8712655132 నెంబర్లను సంప్రదిచవచ్చని అన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యం

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ షేక్ రేష్మ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, సాయంకాలం జ్వరంరావటంవంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కఫం పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన రోగికి ఉచిత చికిత్స అందజేయబడునని ప్రభుత్వం తరఫున ప్రతి నెల వెయ్యి రూపాయలు చొప్పున ఆరు నెలల పాటు రోగి యొక్క బ్యాంకు ఖాతాలో జమ చెయ్యడం జరుగుతుందన్నారు.అంతే కాకుండా వ్యాధి నిర్ధారణ అయిన రోగికి యొక్క ఇంట్లో వారికి టిబి జబ్బురాకుండాముందస్తుపరీక్షలు నిర్వహించి వారికి కూడ మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ పర్యవేక్షకులు పవన్ కుమార్, గర్నిమిట్ట హాస్పిటల్ పర్యవేక్షకులు భాగ్యలక్షీ, రమాదేవి, రుక్మిణి పురుషోత్తం మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## భూ రీ సర్వే పక్కాగా నిర్వహించాలి : ఆర్డిఓ శ్రీనివాస్



నల్లగుట్ట పల్లి గ్రామంలో భూ రి సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

**రామాపురం మేజర్‌న్యూస్ :** భూ రీ సర్వే పక్కాగా నిర్వహించాలని రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నల్లగుట్ట పల్లి గ్రామ పొలంలో భూ రీ సర్వే చేస్తున్న రికార్డును మంగళవారం ఆయన పరిశీలించారు. ఎన్ని ఎకరాలు భూమి ఉన్నది, అందులో డ్రైలాండ్, వెట్ ల్యాండ్ విస్తీర్ణం ఎంత, రీసర్వే ఎప్పుడు మొదలుపెట్టారు, ఎన్ని టీములు సర్వే చేస్తున్నాయి, ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలలో సర్వే పూర్తి చేశారు ఇంకెంతచేయాలిఅన్నవివరాలను తహసిల్దార్, మండల సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. మండలంలో నల్ల గుట్ట పల్లి గ్రామ పొలంలో రీ సర్వే ప్రక్రియ జరుగుతోందని, తాసిల్దార్ రామాంజ నేయులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో భూ రీ సర్వే ఇంకా కొద్దిగా చేయాల్సి ఉందనిఆర్డిఓకువివరించారు. ఈ గ్రామంలో రీ సర్వేకు మూడు టీములు ఏర్పాటు చేశామని అన్నారు. భూరి సర్వే నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తేకఠినచర్యలు తీసుకుంటామని తాసిల్దార్‌కు ఆర్డీవో సూచించారు. అనంతరంపిజిఆర్ఎస్దరఖాస్తుల పరిష్కారం ప్రగతిపైకూడాకలెక్టర్‌సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వివిధ అంశాలలో తీసుకోవాల్సినచర్యలపైదిశానిర్దేశంచేశారు. తాసిల్దార్‌రామాంజనేయులుఆర్ఐ సమద్ ఖాన్ వీఆర్వోలువీఆర్ఏలుసర్వేలు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మండల టిడిపి నాయకుడు సురేందర్ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని చిట్లూరు పంచాయతీ హరిజనవాడ కు చెందిన చిట్లూరు శివ శంకర్ పెయింట్ పని చేస్తూ మంగళవారం ప్రమాదంలో గాయపడ్డారు. గాయపడిన వ్యక్తి చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించారు. విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకులు గాలివీటి సురేంద్ర రెడ్డి నాగి రెడ్డి. దేవ దర్శన్ రెడ్డి. చికిత్స పొందుతున్న శివశంకర్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే కోలుకోవాలని వారు ఆకాశించారు

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

– ఇరువురు యువకుల మృతి

**బి. కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,పిటిఎం మండలంలోని బూర్లపల్లి కోళ్లఫారం వద్ద ఘటన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులు మృతి చెందారు.వివరాల్లోకి బి.కొత్తకోటలో సినిమా చూసుకుని ద్విచక్ర వాహనంలో వెళుతుండగా అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.మృతులు మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన దండు శంకర కుమారుడు శ్రీనివాసులు (22) అదే కాలనీకి చెందిన మరో యువకుడు చందు (22)గా గుర్తించారు.ఘటన స్థలంలోనే శ్రీనివాసులు మృతి చందగా,చందు అనే యువకుడుని మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.ప్రమాద స్థలానికి చేరుకున్న ఎస్ఐ హరిహర ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# నాటి సాహసానికి సలాం...నాడు కనీస గౌరవ దక్కని వైనం

– తలారి పేరు నేటికి ప్రసిద్ధి – పాఠకులకు నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం

– అధికారులు ఆయన సాహసానికి తగిన గుర్తింపునివ్వాలని ప్రజల విజ్ఞప్తి



వీఆర్ఏ గౌస్ బాషా

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** అది అక్టోబర్ 08,2003 తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండలంలో భయానక పరిస్థితులు ఏర్పడిన రోజులు.మండలంలోని బయప్పగారిపల్లె పంచాయతీ కుమ్మరపల్లె, దళితవాడ,పెమ్మన్నగారిపల్లెలో మంగళవారం ఉదయం విద్యుత్లన్లనుంచి ఎగిసిన మంటలు జనాన్ని. తీవ్ర భయాందోళనకు గురిచేశాయి. పిల్లాజెల్లాతో జనం ప్రాణాలను రక్షించుకోడానికి పొలాల్లోకి పరుగులు తీశారు. ఈ సంఘటనలో దాదాపు ఐదులక్షలరూపాయల విలువైన స్టార్టర్లు,మోటార్లు,టీవీలు,బల్బులు బూడిదవ్వగా ఓ ఎద్దు మృతి చెందింది. కుమ్మరవల్లె,పెమ్మనగారిపల్లెల్లో తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.మంగళవారం ఉదయం బి.కొత్తకోట – మదనపల్లె మార్గంలో కె.వి.లైన్ విద్యుతమీగలు తెగి ఎల్.ట్ టైను (ఆ గ్రామాలకు సరఫరా) య్యే విద్యుత్తు లైను) పై పడటంతో ఒక్కసారిగా మంటలు ఎగిశాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.ఇంతలోనే పక్కనే ఉన్న దళితవాడ,పెమ్మనగారిపల్లె విద్యుత్తు లైన్లు నుంచి కూడా మంటలు పెద్ద పెద్ద శబ్దాలు ప్రారంభమయ్యాయి.ఇళ్ళలోఉన్న టి.విలు, విద్యుత్తు మీటర్లు,మెయిన్ స్విచ్లు, బల్బుల్లోంచి కూడా మంటలు చెలరే గాయి.వెంటనే జనమంతా సమీపంలోని పొలాల్లోకి చిన్నపిల్లలు, వృద్ధుల తోపాటు పరుగుతీశారు.దాదాపు గంటసేపు ఈ విద్యుత్తు జ్వాలలు,పెద్ద శబ్దాలు జనాన్ని భయకంపితులను చేశాయి. పొలాల్లో ఉన్న విద్యుత్తు బోరు మోటార్లు,స్టార్టర్లు కూడా కాలి పోయాయి.విద్యుత్ స్తంభాలు నిప్పులు కక్కుతూ భూమిలోపలి నుంచిమంటలు ఎగజిమ్మడం కన్పించింది.అదృష్టవశాత్తు సకాలంలో వల్లే జనం ప్రమాదాన్ని గుర్తించడం, పరిసరాల్లో భూమి తేమలేని కారణంగా ప్రాణాలతో బయటపడ్డారు. దాదాపు 300 మంది ఈ ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు.పెమ్మనగారిపల్లెలో పి.రఘురామిరెడ్డికి చెందిన పది వేలరూపాయల విలువైన ఎద్దు విద్యుత్ ఘాతానికి మృతి చెందింది.మరో ఎద్దు షాక్ గురైంది.ఈ మూడు గ్రామాల్లో టి.విలు,మీటర్లు, లైట్లు, విద్యుత్ సర్వీసు వైర్లు,కుమ్మరపల్లెలో ఉన్న తాగునీటి బోరు మోటారు,స్టార్టర్ తోపాటు ఆ పల్లెలకు చెందిన సుమారు 27 బోరు మోటార్లు,పూర్తిగా కాలిపోయాయి.వీటి విలువ 5 లక్షలు ఉంటుందని అంచనా.అదే సమయంలో ఈ మార్గంలో మదనపల్లె నుంచి బి.కొత్తకోట వెళుతున్న బస్సు గ్రామ సమీపంలోకి రాగా,విషయాన్ని గమనించిన తలారి గౌస్ సాబ్ ఆ బస్సును అడ్డుకోవడంతో బస్సులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ప్రమాదం జరుగుతున్న సమయంలో పక్కగ్రామంలో ఉన్న మొగసాలమర్రి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవమ్మ తమ గ్రామప్రజలతో వచ్చి తీవ్రభయాందోళనకు గురైన కుమ్మరపల్లె,పెమ్మసానివల్లె ప్రజలను ఓదార్చారు.తరువాత విషయాన్ని సంబంధింత అధికారులకు తెలియజేశారు.తరువాత అప్పటి పిటిఎం సబ్ స్టేషన్ ఇన్చార్జ్ ఎ.ఇ శంకరప్ప,బి.కొత్తకోట ఎస్.ఐ సురేంద్రరెడ్డి మదనపల్లె నుంచి బి.కొత్తకోటకు వెళుతూ గ్రామస్థులను పరామర్శించారు. ఎ.కె. శంకరప్ప విషయాన్ని మదనపల్లె ట్రాన్స్కోడి.ఇ షరీఫ్ కు ఫోన్ ద్వారాతో తెలిపారు.తక్షణమే విద్యుత్ లైను పునరుద్ధ రించాల్సిందిగా శంకరప్పను ఆయన ఆదేశించారు. తంబళ్లవల్లె ఎమ్మెల్యే కలిచెర్ల ప్రభాకర్ డ్డి,మాజీ ఎమ్మెల్యే ఎ.వి.లక్ష్మిదేవమ్మలు బాధిత గ్రామాలకు చేరుకుని వారిని పరామర్శించారు.వీరితోపాటుటి.డి.పి నాయకులు వై. చంద్రశేఖర్ రెడ్డి,పప్పిరెడ్డిగారిపల్లె అమరనాథరెడ్డి,డి.మాధవ రెడ్డి,తాతప్ప, వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, విశ్వనాథరెడ్డి,జయభారతి రెడ్డి,కో–ఆప్షన్ సభ్యుడు అహ్మద్ బాషా కూడా సందర్శించారు.ఈ విష యంపై గ్రామస్తులు అప్పటి మదనపల్లె నబ్ కలెక్టర్ స్మితా దాస్ వినతి పత్రం అందజేసి నష్టపోయిన రైతులను అదుకోవాలని విజ్ఞప్తి చేశారు.అయితే అప్పుడు తన ప్రాణాలకు తెగించి బస్సు ప్రయాణికులను రక్షించిన తలారి గౌస్ బాషాకు ప్రశంసాపత్రంఅందజేసితగిన గుర్తింపునివ్వాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



నిప్పులు కక్కిన విద్యుత్ స్తంభాలు

ప్రాణభయంతో జనం పరుగు

- ప్రయాణికులను రక్షించిన తలారి
- దగ్ధమైన మోటార్లు, స్టార్టర్లు
- రూ. 5లక్షల ఆస్తి నష్టం
- సాయం కోసం సబ్‌కలెక్టర్‌కు వినతి

కుమ్మరపల్లె(బి.కొత్తకోట), అక్టోబరు7 (ప్రభాతవార్త): బి.కొత్తకోట మండలం బయప్పగారిపల్లె పంచాయతీ కుమ్మరపల్లె, దళితవాడ, పెమ్మన్నగారిపల్లెలో మంగళవారం ఉదయం విద్యుత్‌లైన్లనుంచి ఎగిసిన మంటలు జనాన్ని తీవ్ర భయాందోళనకు గురిచేశాయి. పిల్లాజెల్లాతో జనం ప్రాణాలను రక్షించుకోడానికి పొలాల్లోకి పరుగులు తీశారు. ఈ సంఘటనలో దాదాపు ఐదులక్షలరూపాయల విలువైన స్టార్టర్లు,మోటార్లు, టీవీలు, బల్బులు బూడిదవ్వగా ఓ ఎద్దు మృతి చెందింది. కుమ్మరపల్లె, పెమ్మనగారిపల్లెల్లో తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం ... కె.వి లైన్ విద్యుత్‌తీగలు తెగి ఎల్.టి లైను (ఆ గ్రామాలకు సరఫరా అయ్యే విద్యుత్తు లైను) పై పడటంతో ఒక్కసారిగా మంటలు ఎగిశాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.ఇంతలోనే పక్కనే ఉన్న దళితవాడ, పెమ్మనగారిపల్లె విద్యుత్తు లైన్లు నుంచి కూడా మంటలు పె... ద్ద పెద్ద శబ్దాలు ప్రారంభమయ్యాయి. ఇళ్ళల్లో ఉన్న టి.విలు, విద్యుత్తు మీటర్లు,మెయిన్ స్విచ్‌లు,బల్బుల్లోంచి కూడా మంటలు చెలరేగాయి. వెంటనే జనమంతా సమీపంలోని పొలాల్లోకి చిన్నపిల్లలు, వృద్ధులతోపాటు పరుగుతీశారు. దాదాపు గంటసేపు ఈ విద్యుత్తు జ్వాలలు, పెద్ద శబ్దాలు జనాన్ని భయకంపితులను చేశాయి. పొలాల్లో (మిగతా 3వ పేజీలో)

1.ఆర్టీసీ బస్సుడ్రైవర్‌ను హెచ్చరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన తలారి గౌస్‌సాబ్
2. దగ్ధమైన మీటరు,ఫ్యూజులు
3. దగ్ధమైన స్టార్టర్
4. విద్యుదాఘాతానికి బలైన ఎద్దు

2003లో వచ్చిన ఒక పత్రిక పేపర్ కటింగ్

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి



**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలోని బూర్లపల్లి కోళ్ల ఫారం సమీపంలో మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియనివాహనండీకొనడంతోపెద్దతిప్ప సము ద్రం ఎస్సీ కాలనీకి చెందిన దండు శంకర కుమా రుడు శ్రీనివాసులు(22)ఘటనస్థలంలోనేశ్రీనివాసులుమృతి చెందాడు.అదేకాలనీకిచెందిన మరో యువకుడు చందు (22) అనేయువకుడునిమదనపల్లెఆసుపత్రికితరలించగా చికిత్సపొందుతూమృతిచెందాడు.ప్రమాదస్థలానికి చేరు కున్న ఎస్ఐహరిహరప్రసాద్,కేసుదర్యాప్తుచేపట్టినట్లు తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీల పట్ల చిన్నచూవు,చులకన భావన తగదు

– జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఎస్సీ,ఎస్టీ ప్రజలపై చిన్నచూపు తగదని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు అన్నారు.అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ మండలం,ఎల్లుట్ల పంచాయతీ,శీలంవారి పల్లికి చెందిన గిరిజన మహిళ అలివేలమ్మపై ఇదే గ్రామానికి చెందిన నక్కల సుధాకర్,నక్కల బాలకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు ఈనెల 12వ తేదీన కులం పేరుతో దూషించి విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఈ నెల 14వ తేదీన సుధాకర్,బాలకృష్ణ ఇద్దరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు నమోదు కావడం జరిగింది.బాధిత మహిళ అలివేలమ్మ మదనపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న నేపథ్యంలో రాష్ట్ర గిరిజన సమైక్య వ్యవస్థాపకులు కోనేటి దివాకర్ రావు,బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహనలతో కలిసి మంగళవారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న అలివేలమ్మను పరామర్శించి దాడి జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు.అదేవిధంగా స్థానిక డిఎస్పి కొండయ్య నాయుడుకి ఫోన్ చేసి విచారణ వేగవంతం చేయాలని, బాధిత మహిళా స్వగ్రామం నందు మళ్ళీ గొడవలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి బాధిత కుటుంబానికి అండగా నిలబడాలని కోరడంతో డిఎస్పి సానుకూలంగా స్పందించి పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తానని తెలియజేశారని,దాడికి గల కారణా లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి నివేదిక రూపంలో సమర్పిస్తానని డివిఎంసి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# పంచాయతీ కార్యాలయానికి ఏసి వితరణ చేసిన పురం



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి పంచాయతీ కార్యాల యానికి ఏ సి వితరణ చేశారు.అదే విధంగా తెలుగుదేశం పార్టీ నాయ కులు పోలిశెట్టి సురేంద్ర బీరువా వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ కార్యాలయానికి నిత్యం వందలాది మంది ప్రజలు వస్తూపోతూ ఉంటారని, ఈవో కార్యాలయంలో కూర్చుని మాట్లాడుకుని వారి వారి పనులు చేసుకుంటూ వెళు తుంటారని అన్నారు.వారికి సౌకర్యార్థం కార్యాలయంలో ఈ సమయంలో వేసవి దృష్ట్యా ప్రజలకు కాస్త ఉపశమనం కలుగుతుందని ఉద్దేశంతో ఈ వితరణ కార్యక్రమం చేపట్టామని ఇరువురు అన్నారు. పంచాయతీ ఈవో వై. గురు మోహన్ మాట్లాడుతూ నాయకులు, దాతలు కార్యాలయానికి ఏమి చేసినా అది ప్రజాసేవ కిందికే వస్తుందని ఆయన అన్నారు. పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర చేసిన వితరణ పరికరాలు భవిష్యత్తు తరాలకు కూడా మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి, పీలేరు మండల తెలుగు యూత్ అధ్యక్షులు నల్లారి రియాజ్, ఏబీఎన్ రాజు,మనోహర. మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ పీర్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

# సునీత విలియమ్స్ ధీరత్వం ప్రశంసనీయం





### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడి

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలపాటు ఉండిపోయిన అంతరిక్ష వీరవనిత సునీత విలియమ్స్ బుధవారం ఉదయం భూమికి తిరిగి రానున్నారని, ఆమె ధీరత్వం ప్రశంసనీయమని వారు తెలియ జేశారు వెంకటేశ్వర్లు డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో కొనియా డారు. ప్రపంచ ప్రజలంతా సునీత విలి యమ్స్ రాక కోసం వేయికళ్లతో ఎదురుచూ స్తున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ వ్యోమగామిసునీత చుక్కల తోటలో చక్కగా తిరిగి చందమామలోని చిదంబర రహస్యాలు చేజిక్కించుకొని ధరణికి తిరిగి రానుండటం మనసునుపులకరింపచేస్తుందనిపేర్కొ న్నారు. పరదేశంలో మనం పది రోజులు ఉంటేనే మాతృదేశం మీద మమకారం పుడుతుందనీ, అలాంటిదివేలమైళ్లదూరంలోఉన్న రోదసిలోకి వెళ్లి తొమ్మిది మాసాలు ఎక్కడ చిక్కుకు పో వాల్సి వచ్చినా ఏమాత్రం వెరవకుండా గడి పిన సునీత గొప్ప ధైర్య శాలి అని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు గ్రహీత కామటం వెంకటేశ్వర్లు ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు ప్రపంచ చరిత్రలోనే ఇది ఒక అరుదైన ఘట్టమని క్షణక్షణం ఏం జరుగు తుందోనని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని ముఖ్యంగా భారత సంతతికి చెందిన మహిళ ఇంతటిఅద్భుత ఘనవిజయానికి విజయానికి కారణం కావడం ప్రధానమంత్రితో సహా ప్రతి భారతీయుడు ఆమె విజయవంతంగా భూమి మీద కాలు మోపాలని కోరుకుంటు న్నారనిఅన్నారుఇలాంటి గొప్ప గొప్ప వ్యక్తులు మహిళలకు ఆదర్శం కావాలని మహిళా శక్తి ఎందులోనే తీసివేయరాదని వారు ఉన్నారు కాబట్టిఅన్నిరంగాలలోమహిళలు ముందంజ లో ఉండాలని వారు అభిలాషించారు

# ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరణ స్థలాన్ని పరిశీలించిన ఎంఆర్‌పిఎస్ నాయకులు



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం, కె వి పల్లి మండలం గర్నిమిట్ట కేంద్రంలోగత కొన్ని సంవత్సరాలుగా అభినవ అంబేద్కర్, మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎం ఆర్ పిఎస్ జెండా ఆవిష్కరణ జరుగుతోందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ స్పష్టం చేశారు మంగళవారం మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేసే ఎంఆర్‌పిఎస్ నాయకులు జండా ఉన్న స్థలాన్ని పరిశీలించి స్థానిక రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్ వారితో స్థలం గురించి చర్చించడం జరిగింది.అదేవిధంగా ఎంఆర్‌పిఎస్ ఉద్యమానికి సంబందంలేని కొంత మంది ఎంఆర్‌పిఎస్ పేరు చెప్పు కుంటూ స్థానిక అధికారులను కలుస్తున్న నేపథ్యంలో అటువంటి వారికి మందకృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్ ఉద్యమానికి ఎటువంటి సంబందం లేదని, వారు చేసే ఎటు వంటి కార్యాచరణ అయినా బాధ్యత వహించదని.. అటువంటి వారి పై డిపార్ట్మెంట్ వారు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకున్నా మందకృష్ణ మాదిగ నాయకత్వం ఎటువంటి భాద్యతవహించదని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎం ఎస్ పి కేవీ పల్లి మండలం ఇన్చార్జి దొడ్డి వెంకటాచలపతి, ఎంఆర్‌పిఎస్ మండల ఇన్చార్జ్ సందిపోగుల రాము, ఎంఎస్‌పి, ఎంఆర్‌పి ఎస్ నాయకులు ఆదినారాయణ, విజయ విజయ్ భాస్కర, రాజేష్, వెంకట రమణ, ఎం ఈ ఎఫ్ నాయకులు అంజి, శ్రీరాములు, వీరాంజి,యువ నాయకులు భాస్కర, అంజి, పృధ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు నియోజకవర్గంలో చెలరేగిపోతున్న నకిలీ పురుగుల మందులు

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలోని మామిడి రైతులు పంట దిగుబడి బాగా రావడం కోసమని పురుగుల మందులు మామిడి పంటలకు పిచికారి చేయగా పూత రాలిపోతుందని బాధతో మరల ఎరువుల అంగళ్ళని సందర్శించి అడగగా వారేమో 15 రోజులకు ఒకసారి పురుగుల మందులను పిచికారి చేయాలని అలా చేసినట్లయితే పంట దిగుబడి బాగా పెరుగుతుందని తెలియజేశారు. దాంతో రైతులందరూ కూడా కలిసి 15 రోజులకు ఒకసారి పురుగుల మందులను పిచికారి చేయగా అసలుకే మోసం జరిగింది అన్నట్లుగా పంటపూర్తిగానశించిపోతుండడంతోరైతులందరూ బెంబేలెత్తుతున్నారు. దీనికంతా కారణం ఏవి అసలైన పురుగుల మందులు తెలుసు కోలేక పోవడం అని బాధపడుతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ అధికారులు ఎరువుల అంగళ్లను సందర్శించి తనిఖీ చేయక పోవడంతోనె ఇలా జరుగుతుందని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు కనికరించి రైల్వే కోడూరు నియోజకవర్గం లోని అన్ని ఎరువుల అంగళ్లపై తనిఖీ చేయవలసిందిగా మొరపెట్టుకుంటున్నారు. లేదంటే రైతులందరికీ ఆత్మహత్య శరణ్యం అవుతుందని తెలియజేశారు.




రైల్వే కోడూరు నియోజకవర్గంలో అత్యధికంగా నకిలీ పురుగుల మందులను అంటగడుతున్న ఓ ఎరువుల అంగడి దృశ్యం

# కార్మికుల చలో ఢిల్లీ పోస్టర్లు విడుదల



**రాజంపేట మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈనెల 28వ తేదీన చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను మంగళవారం రాజంపేట ఆర్అండ్‌బి బంగ్లా వద్ద భవన నిర్మాణ కార్మిక జిల్లా అధ్యక్షులు గాలిచంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికందర్లు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28వ తేదీన ఢిల్లీ పార్లమెంట్ ఎదుట చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు వై. నరసింహ,నన్నేసాహెబ్,మహమ్మద్ హుస్సే న్,పి.జైరామ్, వెంకటస్వామి, నాగభూషణం, వెంకప్ప,శ్రీనివాసు,ఖసీం, పాల్గొన్నారు.

# చేపలచెరువు వేలంతో పంచాయతీకి ఆదాయం...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం మద్ది నాయనపల్లి గ్రామపం చాయతీ కార్యాల యంలో మంగళ వారం మదనపల్లి డిఎల్పీఓ నాగరాజు ఆధ్వ ర్యంలో చేపల చెరువు వేలం పాట బాట్నా యని చెరువులో చేపల పెంపకానికి వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో నరసిం హులు రూ. 2,60,500/- దక్కించు కున్నారు. ఈ వేలం పాట ద్వారా గ్రామ పంచాయతీకి రూ. 2,60,500 ఆదాయం వచ్చినట్లు డిఎల్‌పి ఓ నాగరాజు తెలిపారు. ఈ వేలం పాటల్లో ఈఓఆర్డి మోహన ప్రతాప్, సర్పంచ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# దారి తప్పిన కృష్ణ జింక

**పెనగలూరు, మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలంలోని ఓబిలి (పంచాయతి) గ్రామంలో అకస్మాత్తుగా కృష్ణ జింక ప్రత్యక్షం అవడంతో గ్రామ ప్రజలు కొంతమంది కలిసి దానిని సంరక్షించి అటవీ శాఖ అధికారులకు తెలియజేసి అప్పజెప్పారు. ఈ లోపల కృష్ణ జింక విషయంపంచాయతీలోని గ్రామాలలో నివసిస్తున్న ప్రజలందరికీ తెలియడంతో జనమంతా కలిసి వచ్చి కృష్ణ జింకను వీక్షించి వెళ్లారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం చేరుకోరు విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

### ప్రిన్సిపాల్ శ్యామలాదేవి

**రామాపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి పాసైన విద్యార్థులు మార్చి 17 నుంచి మే 22 తేదీ లోపు దరఖాస్తు లు చేసు కోవాలన్నారు. మార్కుల మెరిట్ ఆధారంగా రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని ఆమె కోరారు.

# ఫోక్సో చట్టంపై అవగాహన




**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఫోక్సో చట్టం, సెన్సిటైజేషన్ పై మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో మంగళవారం అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, జి. శ్రీదేవి హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ లైంగిక చట్టాల నుంచి పిల్లలకు రక్షణ చట్టం ఫోక్సో చట్టమని 2012 సంవత్సరంలో పిల్లల లైంగిక వేధింపులపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించబడిందన్నారు. ఈ చట్టం ద్వారా బాధితులను రక్షించి మద్దతుగా నిలిచి నేరస్తులను కనుక్కొనేందుకు మెరుగైన పద్ధతులను నిర్దేశిస్తుందని లైంగిక నేరాలను సమర్థవంతంగా పరిష్కరించి సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం ఆమోదం పొంది అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం ఆడ పిల్లలను లైంగికంగా వేధించే వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు. తీవ్రమైన లైంగిక వేధింపుల నేరాలకు పాల్పడితే ముద్దాయిలకు మరణశిక్ష , లేక జరిమానా జైలు శిక్షలు ఉంటాయన్నారు. 18 సంవత్సరాల పిల్లలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు.లైంగిక వేధింపులు అశ్లీలత వంటి నేరాల నుండి రక్షించడానికి ఫ్రేమ్ వర్క్ ను రూపొందించడానికి ఈ చట్టం రూపొందించబడిందన్నారు.ప్రతి దశలో పిల్లల ప్రయోజనాలను కాపాడేందుకు 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలతో లైంగిక చర్యలకు పాల్పడితే లైంగిక నేరంగా పరిగణించబడడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఫోక్సో ఈ బాక్స్ కేసులను నమోదు చేయడానికి జాతీయ బాలలహక్కుల రక్షణ మిషన్ అధికారిక పోర్టర్లో బటన్ అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098, లీగల్ సర్వీసెస్‌హెల్ప్‌లైన్‌నెంబర్15100మొదలగుఅంశాలనువివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎయిడెడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, పి .మనోహర్, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు, ఎంపీడీవో ప్రసాద్, నిత్యానంద రాజు, ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్‌శివప్రసాద్,మహిళాపోలీసులు, ఆశా, అంగన్వాడి వర్కర్లు, మహిళలు, పారా లీగల్ వాలంటరీలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పొత్తు ధర్మాన్ని పాటించండి

## జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో కూటమి నాయకులు, అధికారులు సైతం కూటమి పొత్తు ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఉందని తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ సూచనలు చేశారు. మంగళవారం ఆయన తంబళ్లపల్లె మండల కార్యాలయాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఎంపీడీవో లోకేష్ రెడ్డి, ఏపీఓ అంజనప్ప, హౌసింగ్ ఇతర అధికారులతో విడివిడిగా చర్చించారు. ఈ మధ్యకాలంలో మంజూరైన గోకులాలు, బిసి రుణాలపై చర్చించి కూటమి లో భాగస్వామిగా ఉన్న జనసేన కార్య కర్తలకు న్యాయం చేయాలన్నారు. మండల అభివృద్ధిపనులలో సైతం కూటమి నాయకుల సలహాలు,సూచనలు పరిగణ లోకి తీసుకోవా లన్నారు. తంబళ్లపల్లె మండలంలో కూటమి నాయకులు పరస్పర విమర్శలు, విభేదాలు మాని సమన్వయంతో పనిచేయా లని సూచించారు. కూటమి నాయకులు ఎప్పుడు విడిపోతారా అని గుంట కాడ నక్క మాదిరి వైకాపాకాచుకుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి నాయకులు ప్రతి అభివృద్ధి పనులలో కూటమి నాయ కులు సమిష్టి భాగస్వామ్యంతో అధికారుల సమన్వయంతో ప్రజాసేవ చేయాలని సూచిం చారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి రహిత పాలన కొనసాగుతోందని భవి ష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం కూటమి నాయకుల సమిష్టి కృషితో విజయ దుందుభి మోగించాలనిఆకాంక్షించారు. ఈ సంద ర్భంగాసాయినాథ్ కు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలుఘనస్వాగతం పలికా రు.ఆయనవెంట జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, రాజారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, గోపి దీన్నేచంద్ర,బిజెపి మండలఅధ్యక్షుడురమణ,శంకర్‌రెడ్డి, మండ లంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నా యకులుకార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లో 1200 ఓట్లు మించి ఉండరాదు

## ఎన్నికల అధికారి రాఘవేంద్ర



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఎన్నికల పోలింగ్ కేంద్రంలో 1200 ఓట్లు మించి ఉండరాదని ఎన్నికల ప్రధాన అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర సూచించారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆరు మండలాల ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు నిష్పక్షపాతంగా జరగాలని సూచించారు. చనిపోయిన ఓటర్లను తొలగించి కొత్త ఓటర్ల నమోదు పారదర్శకంగా జరపాల్సి ఉంద న్నారు. ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఎలాంటి తప్పొప్పులు ఉన్న సవరించుకోవా లని కోరారు. ఎన్నికల నమోదు కార్యక్ర మంలో రాజకీయ పార్టీల నాయకులు నిష్పక్ష పాతంగా వ్యవహరించి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఓటర్ల నమోదు పై పలు సమస్యలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో తంబళ్లపల్లె తాసిల్దార్ హరికుమార్, ఐదు మండలాల తాసిల్దార్లు, తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, టిడిపి కురబలకోట మండల అధ్యక్షుడు సురేంద్ర, బిజెపి అధ్యక్షుడు రమణ, శంకర్ రెడ్డి,వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం బలోపేతానికి కృషి చేయండి

## - ఎస్.ఏ.కరీముల్లాకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సూచన



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా ఆయన సతీమణి మద నపల్లి మునిసిపాలిటి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానాతో కలుసు కోవడం జరిగింది. మంగళవారం ఎమ్మెల్యేకి శాలువ,పుష్ప గుచ్చం అందించి సన్మానించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి స్పం దిస్తూఎస్.ఏ.కరీముల్లా పార్టీకి విధేయుడ న్నారు.వారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి గట్టి ప్రయత్నం చేయాలని సూచించారు.అనంతరం ఎస్.ఏ. కరీముల్లా మాట్లాడుతూ పార్టీలో తనను గుర్తించి,రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శిగా నియమిం చడానికిసహకారంఅందించడంపట్ల కృతజ్ఞ తలు తెలిపారు.పార్టీ అధిష్టానం రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,పుంగనూరుఎమ్మెల్యేపెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిల ఆదేశాలు మేరకు పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి వైఎస్ఆర్సిపి కట్టుబడి ఉందనే విషయాన్ని ప్రజల్లోకి బలంగాతీసుకెళ్లడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఇరిగేషన్ డైరెక్టర్ రవి చంద్రా రెడ్డి,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఓబులవారిపల్లి పంచాయతీ లోని బొంతవారి పల్లి దళిత వాడకు చెందిన జవ్వాది లక్ష్మయ్య అనేకూలి మంగళ వారం ఉదయం గుండె పోటు తో అకస్మాత్తు గా మృతి చెందారు. వివరాలలోకి వెళితే మృతుడు ప్రతి రోజు కూలీ పనులు చేసుకొని కుటుంబ జీవనం గడిపే వారు. మంగళ వారం ఉదయం తెల్లవారు జామున కూలీ పని కి వెళ్లేందుకు సిద్ధపడు తుండ గా గుండె పోటు వచ్చిందని, వెంటనే చికిత్స కోసం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందిన ట్లు మృతుని భార్య జ్యోతి కుటుంబ సభ్యులు తెలిపారు. నిత్యం రెక్కలాడితే గాని డొక్కలు నిండనికుటుంబంఆయనమృతితో జీవనాధా రం కోల్పోయి వీధిన పడే పరిస్థితి వచ్చింది.

